## ప్రసంగము 4

# సంఘము - పరిశుద్ధులతో కూడినది (క్షమించబడిన పాపులచే!)

## (1 కొరింథీయులకు 6:9-11)

"సంఘమనేది పాపులకొరకైన వైద్యశాలయే కానీ పరిశుద్ధులను ప్రదర్శనకు ఉంచు ఒక మ్యూజియం కాదు" అని ఒకరు అన్నారు. సంఘములోని ప్రజలు ఒకప్పుడు మానవ జాతికి తెలిసిన ప్రతి పాపము విషయంలో అపరాధులైయున్నారు. సువార్తికుడు పుల్‌పీట్‌పై నిలువబడినప్పుడు, అతడు వ్యభిచారముచేసినవారిని, జారత్వము చేసినవారిని, భార్యను బాధపెట్టు విషయంలో అపరాధులైనవారిని, దోచుకొని ఇతరులను హత్యచేసినవారిని, మరియు జైలులో గడిపినవారిని - అత్యాశకు లోబడుట, పిసినారితనము, క్రోధము మరియు గర్వము మొదలైనవారిని చూస్తుంటాడు.

సంఘము అనేది పరిపూర్ణులైన వారిచే ఏర్పడినది కాదు, అది క్రీస్తు రక్తముచే నీతిమంతులుగా చేయబడిన వారిచే కూర్చబడిన, సంఘములోని వారికిని మరియు వెలుపలివారికిని మధ్యగల భేదము సంఘములోని వారు "పరిశుద్ధులని" వెలుపటివారు "పాపులని" కాదు; కాని అది కేవలము లోపలివారు కృపచే రక్షించబడిన పాపులైయుండగా, సంఘమునకు వెలుపలివారు రక్షించబడని పాపులు.

సంఘ సభ్యులు మరియు పాపుల మధ్యగల సంబంధమును గూర్చి 1 కొరింథీయులకు 6:9-11 వివరించినంత మంచిగా క్రొత్త నిబంధన గ్రంథములో మరే వాక్యభాగము వివరించుటలేదు: ఈ వాక్య భాగము సంఘము మరియు పాపులను గూర్చిన మూడు స్పష్టమైన వాస్తవాలను బోధించుచున్నది.

### సంఘమనగా పాపులచే ఏర్పాటుచేయబడినది (6:9-11ఎ)

**కొరింథీ సంఘమునకు పౌలు యొక్క సందేశము**

ఈ వాక్యభాగంలో పౌలు, న్యాయమైన, నీతిమంతమైన జీవితమును జీవించమని కొరింథీ సంఘమునకు బోధించుచున్నాడు. దీనితో ఉదాహరణకు ఒక సహోదరుడు తన సహోదరునికి వ్యతిరేకముగా చట్టమును ఆశ్రయించకూడదని (1 కొరింథీయులకు 6:1-8) మరియు జారత్వము చేయకూడదని (6:15-20) ఇమిడియున్నాయి.

ఆ కొరింథీ పట్టణములో, అతి సాధారణమైన పాపములను విడిచి పెట్టువలసినవారైయున్నారని వారికి అర్థమగు రీతిగా చెప్పుటకు పౌలు అట్టి పాపముల విషయంలో అపరాధులగువారు "పరలోక రాజ్యమును" స్వతంత్రించుకొనరని సూటిగా చెప్పుచున్నాడు. "పరలోక రాజ్యమును" స్వతంత్రించుకొనుట? అనగా పరలోకమునకు వెళ్ళుట (గలతీయులకు 5:21; 2 పేతురు 1:11లో పోల్చి చూడుము).

9 మరియు 10వ వచనములో పౌలు ప్రజలు పరలోకమునకు దూరముగా ఉంచు పది పాపములను తెలియజేసాడు:

1. జారత్వము (లైంగిక దురాచారము; NIV చూడండి) – అనేక విధములైన లైంగిక పాపములకు ఇవ్వబడిన ఒక విశాలమైన పేరు.
2. విగ్రహారాధన – అబద్ధ దేవుళ్ళను ఆరాధించుట.
3. వ్యభిచారము – ఒక భర్త లేదా భార్యతో గాక వేరొకరితో లైంగిక సంబంధము కలిగియుండుట.
4. ఆడంగితము (స్వలింగ సంపర్కము; RSV చూడుము; పురుష వ్యభిచారము NRSV; NIV) – ఒక విధమైన లైంగికము యొక్క రూపము.
5. పురుషసంయోగులు (స్వలింగసంపర్కులు; NRSV) – స్వజాతి లింగములతో లైంగిక సంబంధము కలిగియుండుట.
6. దొంగతనము – దోచుకొనుట, లేదా దొంగిలించుట, ఇతరులకు చెందినవాటిని తీసుకొనుట.
7. పిసినారితనము (లోభి; RSV) – ఇతరులకు చెందినవాటిని పొందాలనే ఒక బలమైన కోరిక లేదా అధికముగా తీసుకొనుటను – సంపాధించాలనే ఒక నిర్ణయము. "ఇది డబ్బుకొరకైన అపరిమితమైన ప్రేమ లేదా కోరిక."[1]
8. త్రాగుబోతుతనము.
9. దూషకులు (అపవాదము; NIV) – ఇతరులకు వ్యతిరేకముగా మాట్లాడుట.
10. దోచుకొనుట (దోపిడి; NIV) – ఇతరుల వద్దనుండి మోసపూరితముగా తీసుకొనుట.

బహుశ, ఈ పది పాపములు మాత్రమే ప్రజలను పరలోకానికి వెలుపల ఉంచుతాయి అనేది పౌలు యొక్క ఉద్దేశము కాదు కానీ ఈ పది పాపాలు సమస్త దుర్నీతికి ప్రాతనిధ్యము వహించుచున్నాయి. లోకములో ఆసాధారణమైన పాపములో పాలుపంచుకొను ఎవరు కూడా "దేవుని రాజ్యములోనికి ప్రవేశించరు."

**మనకొరకు పౌలు యొక్క సందేశము**

ఈ పాపముల యొక్క జాబితానుండి మనమేమి గ్రహించాలి?

1. *జాబితాలో చెప్పబడినవాటిని ఆచరించుట పాపములు.* దేవుడు వాటిని పాపములని చెప్పాడు. కాబట్టి అవి పాపములు. మనము బైబిల్‌ను విశ్వసించినట్లైతే దేవుని ఇట్టి ప్రేమను గూర్చి కలిగియున్న దృష్టినే మనము కలిగియుందుము.

ప్రత్యేకముగా స్వలింగసంపర్కం గూర్చి ఆలోచించినట్లయితే, స్వయం సంపర్కము అనేది పాపము అని మాట్లాడుట ఒక మూఢత్వము అని అంటారు. స్వయం సంపర్కం అనేది కేవలము లైంగిక అలవాటు లేదా ఒక ప్రత్యామ్నాయ జీవన విధానము అని వారు విశ్వసించుచున్నారు. స్వయం సంపర్కులు ఆ విధమైన జీవన విధానానికి "అలవాటు చేయబడినారు" అని కొందరు నమ్ముతారు. ఎందుకనగా వారి యొక్క లింగ నిర్మాణం స్వయంసంపర్కులుగా అంటే వేరేవిధముగా ఉండలేరు. ఏదిఏమైనప్పటికి, మనము బైబిల్‌ను

విశ్వసించినట్లైతే ఆ విధమైన విధానాన్ని అంగీకరించము.

2. *ఈ పాపములకు నిత్య పర్యవసానం ఒకేలా ఉంటుంది.* కొన్ని పాపములకు సాంఘిక, భౌతిక, మరియు తాత్కాలిక పర్యవసానాలు మిగిలిన వాటికంటే ఘోరముగా ఉంటాయి. కానీ ఈ పాపములన్నింటి యుగ అంతిమ పర్యవసనాలు ఒకేవిధముగా ఉంటాయి. ఉదాహరణకు లోకములో అంత్యంత దుష్టులైనవారు – దృష్టులు అనగా వ్యభిచారము చేయుట తప్పుకాదు అనుకునేవారు. వ్యభిచారము జరిగించువారు పరలోకమునకు వెళ్ళుటకుదరదో అలాగే స్వయం సంపర్కము చేయువారు కూడ వెళ్ళకుదరదు.

3. *ఈ పాపములలో దోషులైనవారు కొరింథీ సంఘము యొక్క సభ్యత్వమును కలిగియున్నారు.* "మీలో కొందరు ఇట్టివారైయున్నారు" (6:11ఎ) అనే ఘోరమైన మాటలు చెప్పుచూ పౌలు ముందుకు సాగాడు. "మీరందరు అలాంటివారైయున్నారు" అని పౌలు అనలేదు. కొరింథీ సంఘములోని సభ్యులందరు ఈ జాబితాలలో వ్రాయబడిన పాపముల విషయంలో అపరాధులు కారనేది.

ఏమైనప్పటికీ, కొరింథీ సంఘములో దొంగలు, దోషులు, విగ్రహారాధీకులు, వ్యభిచారులు మరియు స్వయం సంపర్కులు, మరియు ఇతర విధములైన పాపములు చేసిన వారు కలరు. మనము దీనిని ఊహించుట కొంచెము కష్టమే!

మనవలే కొంతమంది సహోదరులు సంఘములోనికి నూతనముగా వచ్చిన సభ్యులు నీతిమంతులుగా, మరియు న్యాయముగా కనిపించునంత కాలము ఆహ్వానించునట్లుగానే కనబడతారు. ఏదిఏమైనప్పటికి దేవుడు పనిచేసిన విధానము అది కాదు. ఆయన పాపులను రక్షించుటకు వచ్చెను (లూకా 19:10). ఆయన పాపులతోను మరియు సుంకరులతోను భోజనము చేసెను (లూకా 15:1, 2). ఆయన తప్పిపోయినవారిని – అనగా "దేవుని రాజ్యమునకు దూరముగా ఉన్నవారిని" రక్షించుటకు ఇష్టపడతాడు (మార్కు 12:34 చూడుము). ఫలితముగా, ఇంతకు ముందు అతడు ఎలాంటి పాపి అయినప్పటికి క్రొత్త నిబంధన సంఘము అందరని ఆహ్వానిస్తుంది!

ఒకసారి ఈ సాదృశ్యమును గమనిద్దాము: ఒకడు హాస్పిటల్లో చేర్చబడటానికి ఏ విధముగా అర్హుడౌతాడు? ఆయన రోగియై యుండవలెను! అలాగే ప్రభువు యొక్క సంఘములోనికి ఒకడు చేర్చబడుటకు మొట్టమొదటిగా కావలసిన ఆ వ్యక్తి ఆత్మీయముగా రోగియైయుండవల సినవాడైయుండవలెను! అతను ఒక పాపి! ఏ విధమైన పాపము చేసినప్పటికి – అతడు/ఆమె క్రీస్తు సంఘములోనికి అనగా పాపుల కొరకైన వైద్యశాలలోనికి ఆహ్వానించబడ్డారు.

## సంఘములోని పాపులు రక్షించబడినవారు (6:11బి)

### కొరింథీ సంఘమునకు పౌలు యొక్క సందేశము

"మీలో కొందరు అట్టివారైయున్నారు" అని చెప్పిన తరువాత పౌలు, "ప్రభువైన యేసు క్రీస్తు నామమునకు మన దేవుని ఆత్మయందును ముందు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (11బి వచనం) అని చెప్పుచూ దేవునికి మహిమకలుగు ఒక భావనను వ్యక్తపరిచెను.

ప్రాథమికముగా పౌలు అదే ఆలోచనను మూడు విధాలుగా వ్యక్తపరిచాడు. ఎందుకు?

ఆ విషయం యొక్క ప్రాధాన్యతను తెలుపుటకు, బహుశ పౌలు ఒక పిల్లవాడు ఆటలో గెలిచిన తరువాత "నేను గెలిచాను," "నేను గెలిచాను," "నేను గెలిచాను" అని చెప్పిన రీతిగానే చేయుచున్నాడు. "మీ పూర్వస్థితి చాలా భయంకరమైనది, మీరు తప్పిపోయారు, కానీ ఇప్పుడు మీరు రక్షించబడ్డారు, మీరు రక్షించబడ్డారు!" అని పౌలు చెప్పుచున్నాడు.

ఈ ఆలోచనను వ్యక్తపరచేటప్పుడు పౌలు యొక్క మూడు భావాలు మూడు విభిన్నమైన సహజార్ధమును కలిగియున్నాయి. కానీ "మీరు కడుగబడి" అనే భావన వారి పాపములకు ఏమి జరిగిందో తెలియజేస్తుంది. వారు కడుగబడినప్పుడు, వారు పాపములు క్రీస్తు రక్తము చేత కడుగబడెను. కడుగబడుటయనేది విశ్వసించిన కొరింథీయులు బాప్తిస్మము తీసుకున్న తరువాత జరిగింది (అపొస్తలుల కార్యములు 18:8). క్రొత్త నిబంధన గ్రంథములో "కడుగుట" అనేది నీటి బాప్తిస్మము అనే అర్థమునకు సంబంధించి తరుచుగా ఉపయోగించ బడింది (అపొస్తలుల కార్యములు 22:16; ఎఫెసీయులకు 5:26; తీతు 3:5).

"మీరు పరిశుద్ధపరచబడినవారు" అనగా మీరు "ప్రత్యేకపరచబడినవారు" ప్రత్యేకముగా దేవుని యొక్క సేవకై ప్రత్యేకపరచబడినవారు లేదా "మీరు పరిశుద్ధులుగా చేయబడినవారు" అని అర్థము. వారు పాపములను కడుగబడిన తరువాత ఈ ప్రజలు దేవుని సేవకొరకు ప్రత్యేకపరచబడిరి. వారు "పరిశుద్ధులు" లేదా "పరిశుద్ధపరచబడినవారు" (1 కొరింథీయులకు 1:2).

"నీతిమంతులుగా తీర్చబడితిరి" అనగా "మీరు నీతిమంతులుగా చేయబడితిరి" అని లేదా మీరు దేవునితో "మంచివారుగా చేయబడితిరి" అని అర్థము. రక్షించబడకముందు వారు దేవుని యొక్క శత్రువులు, ఆయన ఉగ్రతకులోనై మరణ శిక్షవిధించబడినవారు. నీతిమంతులుగా తీర్చబడి వారు దేవునితో తిరిగి సమాధానపరచబడిరి మరియు దేవునియొక్క ఆమోదమును కలిగియుండిరి (రోమీయులకు 5:1, 10).

ఈ దొంగల, మరియు వ్యభిచారుల, మరియు స్వయంసంపర్కుల యొక్క జీవితాలలో ఎంత గొప్ప గమనించదగిన మార్పు చోటుచేసుకుందో! వారు రూపాంతరము చెందారు; వారియొక్క పరిస్థితి మారిపోయింది! వారు ఇక తప్పిపోయినవారు కాదుకానీ – రక్షించబడినవారు, కడుగబడినవారు, పరిశుద్ధపరచబడినవారు మరియు నీతిమంతులుగా తీర్చబడినవారు!

**మనకొరకు పౌలు యొక్క సందేశము**

కొరింథీ సంఘములోని పాపుల కడుగబడిరని మనము సంతోషించవచ్చు – కానీ "నేడు ఆ వాక్యభాగము యొక్క అర్థమేమి?" అని కొందరు అడగవచ్చు.

*వారు రక్షించబడగలిగినట్టయితే మనమును రక్షించబడుదుము!* మనము ఏంచేసిననూ, మనమెంత పాపపూరితమైనవారైననూ, మనము రక్షించబడుదుము! క్రీస్తుని హత్యచేసినవారు, పెంతెకొస్తు దినము రక్షించబడినట్టయితే (అపొస్తలుల కార్యములు 2:23, 36–41), "సంఘమును హింసించిన" తరువాత పౌలు తనను తాను ప్రధాన పాపిగా (KJV) గుర్తించబడి పిలువబడినవాడు (1 తిమోతి 1:15) – రక్షించబడినట్లైయితే, కొరింథీ సంఘములోని దొంగలు, విగ్రహారాధకులు, మరియు స్వయం సంపర్కులు రక్షించబడినట్టయితే అప్పుడు మనముకూడా రక్షించబడుదుము!

*వారు రక్షించబడినట్లే మనమును రక్షించబడుదుము!* 11వ వచనము ఒక వ్యక్తి ఎలా కడుగబడతాడు, పరిశుద్ధపరచబడతాడు, మరియు నీతిమంతునిగా చేయబడతాడు అనేది వివరించును. ఇది కేవలము "మన ప్రభువైన యేసు క్రీస్తు నామమున మరియు మన దేవుని యొక్క ఆత్మలోనే" సాధ్యము. నేడు ఈ గొప్ప ఆశీర్వాదములను పొందుటకు; ఖచ్చితముగా కొరింథీయులు చేసినట్లు చేయవలెను. అతడు లేదా ఆమె క్రీస్తునందు విశ్వాసము కలిగియుండవలెను (యోహాను 8:24); అతని పాపములనుండి మారుమనస్స పొందవలెను, లేదా పాపమునుండి వెనుదిరుగవలెను (లూకా 13:3; అపొస్తలుల కార్యములు 17:30); క్రీస్తునందు అతని విశ్వాసమును ఒప్పుకొనవలెను (మత్తయి 10:32; రోమీయులకు 10:9, 10); తరువాత బాప్తిస్మము పొందవలెను, లేదా పాపక్షమాపణ కొరకు నీటిలో ముంచబడవలెను (అపొస్తలుల కార్యములు 2:38; మార్కు 16:16; 1 పేతురు 3:21).

దేవుని యొక్క కృపచే శుద్ధీకరించు బలముగల యేసు క్రీస్తు రక్తముచే కడుగబడి, పరిశుద్ధపరచబడి, నీతిమంతునిగా తీర్చబడాలనుకుంటున్నారా? అలాగైతే "గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామముబట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసుకొనుమని" అననియ పౌలును కోరిన రీతిగా (అపొస్తలుల కార్యములు 22:16) నేను నిన్నునూ కోరనిమ్ము మీరు తప్పిపోయియున్న పరిస్థితిని గుర్తించండి, మరియు దానిని మార్చుకొనుటకైన నిర్ణయమును చేయండి.

## సంఘములోని పాపులు పాపముచేయకుండునట్లు ప్రయత్నము చేయవలెను

### పాపమనేది గతమై యుండవలెను

"మీలో కొందరు *అట్టివారైయున్నారు*" అని చెప్పిన 6:11 వచనములలోని కాలము గుర్తించండి (నొక్కి చెప్పింది నాది). "అట్టివారైయున్నారు" అనునది భూతకాలము ఇంకొక మాటలలో చెప్పాలంటే, వ్యభిచారము చేయువారు, ఇక వ్యభిచారము చేయకున్నారు; విగ్రహారాధికులు ఇక విగ్రహములు ఆరాధించకున్నారు. దొంగలు ఇక దొంగిలించకున్నారు; మరియు స్వయంసంపర్కులు ఇక స్వయంసంపర్కమును ఆచరించకున్నారు!

"నీతిమంతులు" లేదా సమాజములో "గౌరవమర్యాదలు" గలవారు మాత్రమే కాక క్రీస్తు సంఘములోనికి, పాపులకొరకైన వైద్యశాలలోనికి ప్రవేశించడానికి అర్హులై ఉంటారు అనే వాస్తవమును గ్రహించుట ఎంతో ప్రాముఖ్యమైనది. పాపులు, వారేమైనప్పటికి, వారేమి చేసినప్పటికిని, వారు దేవుని రాజ్యములోనికి, మన ప్రభువు సంఘములోనికి, సురక్షితమైన గొఱ్ఱెలదొడ్డిలోనికి ఆహ్వానించబడదగినవారు.

సురక్షితమైన గొఱ్ఱెలదొడ్డిలోనికి ప్రవేశించేటప్పుడు, మనము తప్పక మారుమనస్సు పొందవలెను – అనగా, మనము లోకములో ఉన్నప్పుడు చేస్తున్న పాపములను చేయకుండునట్లు నిర్ణయించుకొనవలను అనే వాస్తవముకూడ అంతే సమానముగా ప్రాముఖ్యమైనది. మన పాపమేమైనప్పటికిని, మారుమనస్సు అనగా మనము అట్టివాటిని చేయుట విడిచిపెట్టుట అని అర్థము!

### సంఘము సహకరించే సమూహమైయుండవలెను

బహుశ, సంఘమును వైద్యశాలతో పోల్చుకుంటే, దానిని మనము పునరావాసన కేంద్రం

లేదా పరస్పరము సహకరించుకునే గృహముగా పోల్చవలెను. "పన్నెండు రకాల సహోదరులు లేదా గుంపులు" అనగా మద్యపానమును వదిలేసే వారికి తోడ్పడుట, ప్రోత్సాహము, మరియు తన జీవితమును మార్చుకోవాలనుకుంటున్న వారికి లెక్క చూపునది. అందరి యొక్క సహజ సమస్యలను అధిగమించడానికి ఒకరికొకరు సహకరించుకునే గుంపు. మనమందరము బలహీనతలను కలిగియున్నాము; మనమందరము కూడా పాపము చేయుటకు శోధించబడుచున్నాము. ఏదేమైనప్పటికి, మనము సాధారణముగా పాపపూరిత జీవన విధానములలో తిరిగి పడిపోకుండా మనమందరము కలసి సహకరించుకొనవచ్చును.

సంఘమును గూర్చిన యిట్టి భావన ప్రయోజనాలను మరియు వాటిని పొందడానికి కావలసినవాటిని గూర్చి నొక్కి చెప్పుతున్నది. మనము ఒకరికొకరము సహకరించుకొనుట చూచినప్పుడు, మనలో ఎవరము ఒకరికంటే ఒకరము అధికము అనే భావన ఎవరికి రాదు. ఒక క్రైస్తవుడు పిసినారితనము లేదా లోభత్వములో పోరాడుచుండగా, ఇంకొకరు దుర్నీతితో యుద్ధము చేస్తుండవచ్చు. ఇంకా మరొకరు అబద్ధమాడుటను లేదా కోపమును అదిగమించడానికి ప్రయత్నింస్తుంటారు. మనందరము కలిసి మరింతగా యేసువలేనుండుటకు ప్రయత్నించుచున్నాము, అంతేకాక, శరీరేచ్ఛలను జయించి దైవస్వరూపమును పొందుటకు ప్రయత్నించుచున్నాము.

మనందరము కృపచే రక్షించబడిన పాపులము. మనమందరము పూర్వపు వ్యక్తిని విడిచి పెట్టుటకును మనము క్రైస్తవులము కాకమునుపు అపరాధిగా నిందించబడిన పాపములను విడిచిపెట్టుటకు నిజముగా కష్టపడవలెను. క్రీస్తు పాపములను అంగీకరించును గాని పాపమును సహించలేడు! దేవుని యొక్క ఉగ్రతను బట్టి ఒకడు బాగా పాపము చేసిన అతడు రక్షించబడడు అని అనుకునే ప్రమాదముంది, అలాగే దేవుని యొక్క కృపను బట్టి ఒకడు పాపము చేయుచునే ఉండవచ్చును. అయినను దేవుడు క్షమిస్తాడు అనుకునే ప్రమాదము కూడా కలదు. దేవుడు క్షమిస్తాడు కానీ మనము తప్పక మారుమనస్సుపొందవలెను. మారుమనస్సు అనేదానిలో మార్పు అనేది దాగియున్నది. పాపము చేయుట ఆపుటకు మనము తప్పక మనవంతు ప్రయత్నము మనము చేయవలెను, మరియు దేవుని యొక్క చిత్తమును అంగీకరించవలెను!

**ముగింపు**

సంఘమును, పాపములకొరకైన వైద్యశాల అను విషయములో మనము ఎక్కడ ఉన్నాము? మీరు సంఘములో ఉన్నారా? మిమ్ములను మీరు హీనమైనవారిగా భావిస్తున్నారు కాబట్టి సంఘ సభ్యులగుటకు అసమ్మతమును చూపుతుండవచ్చు. మీరు చాలా పాపపూరితమైన వాళ్ళమని క్రైస్తవులమయ్యే మంచివారము కాకాపోవచ్చు అని అనుకొనవచ్చు. మీరు సంఘములోనికి ఆహ్వానించబడరని మీరు భయపడుచుండవచ్చు. బహుశ, మీరు ఆరాధన కార్యక్రమానికి హాజరైనప్పుడు "నేను ఇక్కడ దీనికి చెందినవాడను కాను" అని అనుకొనవచ్చును. అలాగైనట్లైయితే నేను మీ కొరకు ఒక సమాచారాన్ని కలిగియున్నాను. మీరు సంఘమునకు చెందినవారు, మరియు సంఘమనేది "నేను ఈ సంఘానికి చెందినవాడను" అనే భావన కలగించు ప్రదేశము. సంఘములోనికి ప్రవేశించడానికి మీరు కడుగబడి, పరిశుద్ధులుగా చేయబడి, నీతిమంతులుగా తీర్చబడవలెను.

మీరు ఈ వైద్యశాలలోనికి ప్రవేశించారనుకోండి, కానీ మీరు ఇంకను మీరు ఇంతకు ముందు జీవించిన జీవన విధానమును కొనసాగించుతూ ఉన్నారనుకుందాము. ఒకవేళ అదేగనుక జరిగినట్టయితే మీరు మీ జీవితము మార్చుకొనవలెను. మీరు, మీ పాపములనుండి మారుమనస్సు పొంది (అపొస్తలుల కార్యములు 8:22), పాపములను ఒప్పుకొని (1 యోహాను 1:9), మరియు పాప క్షమాపణ నిమిత్తము దేవునికి ప్రార్థన చేయవలెను (అపొస్తలుల కార్యములు 8:22; యాకోబు 5:16). సంఘము ఎలా ఉండాలో అలా ఉండుటకు మీరు సహాయము చేయవచ్చు, మరియు దేవుడు మీరు ఎలా ఉండాలని కోరుకొనుచున్నాడో అలా ఉండుటకును సంఘము కూడా మీకు సహకరించగలదు.

---

సూచన

[1]James Burton Coffman, *Commentary on 1 and 2 Corinthians* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1977), 88.